# BOARD OF SECONDARY EDUCATION (TS)

## SUMMATIVE ASSESSMENT - II

## TENTH CLASS TELUGU PAPER - II

**MODEL PAPER**

**Time: 2 hrs. 45 min.** | **PART - A & B** | **Max. Marks: 40**

సూచనలు: **i)** మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదవండి. మిగతా 2 గంటల సమయంలో జవాబులు రాయండి.

**ii)** అన్ని ప్రశ్నలకు జవాబులు సమాధాన పత్రంలోనే రాయండి.

**Time: 2 hrs.** | **PART - A** | **Marks: 30**

**I. అవగాహన - ప్రతిస్పందన** **20 మార్కులు**

**అ)** కింది గద్యాన్ని చదవండి. ఇచ్చిన కీలక పదాల అర్థాలను ఒక వాక్యంలో వివరించండి. **5 × 1 = 5**

ఆకాశంలోనే నిలిచి శ్రీరాముడిని శరణు కోరాడు విభీషణుడు. అనుగ్రహించాడు దాశరథి. విభీషణుడు శ్రీరాముడి పాదాలపై వాలాడు. రావణుడి విషయాలన్నీ సంక్షిప్తంగా చెప్పాడు. రావణుడిని బంధుమిత్ర సమేతంగా హతమార్చి విభీషణుడిని రాజును చేస్తానని రాముడు తమ్ముళ్ల మీద ఒట్టేసి చెప్పాడు. ఈ పనిలో తాను యథాశక్తితో సహాయ పడతానని విభీషణుడు మాట ఇచ్చాడు. రాముడు విభీషణుడిని ఆలింగనం చేసుకున్నాడు. లక్ష్మణుడితో వెంటనే సముద్రజలం తెచ్చి లంకారాజుగా విభీషణుడిని పట్టాభిషిక్తున్ని చేయమన్నాడు. శ్రీరాముడి ఆజ్ఞ వెంటనే ఆచరణ రూపం దాల్చింది. అందరూ ఆనందాన్ని ప్రకటించారు.

కీలక పదాలు

1. శరణుకోరడం:
2. అనుగ్రహం:
3. యథాశక్తి:
4. ఆలింగనం:
5. ఆజ్ఞ:

**ఆ)** కింది గద్యాన్ని చదివి ప్రశ్నలు తయారు చేయండి. **5 × 1 = 5**

ప్రస్తుతం గ్రంథాలయాలు అనుసరిస్తున్న శాస్త్రీయ విధానాన్ని రూపొందించిన వారు డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్. వృత్తిపరమైన వారి అనుభవంలో నుంచి పుట్టిన ఈ కృషి భారతీయ గ్రంథాలయాలకు సరిపోయే విధంగా మూడు కార్డుల పద్ధతి, ఛార్జింగ్ సిస్టమ్, బైండింగ్ ప్రమాణాలు లాంటి కొత్త మార్గాలను ఆయన ప్రవేశపెట్టారు. రంగనాథన్ రూపొందించిన 'గ్రంథాలయ సిబ్బంది విభజన ఫార్ములా'ను ఇప్పటికీ పాటిస్తున్నారు. పరిమిత వనరులు, ఇబ్బందులతో కొనసాగే భారతీయ గ్రంథాలయాలకు ఆయన కనుక్కున్న మార్గాలు ఎంతో ఉపయోగపడ్డాయి.

ప్రశ్నలు:

6. ---
7. ---
8. ---
9. ---
10. ---

**ఇ) కిందివాటిలో ఒక పద్యాన్ని పూరించి, సొంతమాటల్లో భావం రాయండి.** **1 × 5 = 5**

**11.** నిరయంబైన ...... ధీవర్య వేయేటికిన్

**(లేదా)**

భవదీయార్చన సేయుచో ....... సర్వేశ్వరా

**ఈ) కింది పద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

ఎఱుక గల వారి చరితలు
గఱుచుచు సజ్జనుల గోష్ఠి గదలక ధర్మం
బెఱుగుచు నెఱిగిన దానిని
మఱువ కనుష్ఠించునది సమంజస బుద్ధిన్

ప్రశ్నలు:

**12.** ఎవరి చరిత్ర తెలుసుకోవాలి?

**13.** సజ్జనుల సమావేశం నుంచి దేన్ని తెలుసుకోవాలి?

**14.** దేన్ని మరువవద్దు?

**15.** అనుష్ఠించాల్సింది ఏమిటి?

**16.** పై పద్యానికి శీర్షికను పెట్టండి.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత**

**అ) కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**17.** సుఖం ఇచ్చేవాడు స్నేహితుడు. అనే నీతిని తెలిపే ఒక కథను రాయండి.

**18.** తెలంగాణ గొప్పతనాన్ని గురించి ఇద్దరు మిత్రులు మాట్లాడుకుంటున్నట్లుగా సంభాషణ రాయండి.

**19.** కోపం ఉండటం మంచిది కాదని తెలిపేలా కవిత రాయండి.

www.eenadupratibha.net

Time: 30 min. **PART - B** Marks: 10

**III. వ్యాకరణాంశాలు**

కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి. $20 \times \frac{1}{2} = 10$

1. 'సుఖమిచ్చు' ఈ పదంలోని సంధి ( )
   A) సవర్ణదీర్ఘ సంధి B) ఉకార సంధి C) ఇకార సంధి D) వృద్ధి సంధి
2. యణాదేశ సంధికి ఉదాహరణ ( )
   A) ముత్యమంత B) అత్యంత C) అవేవి D) పరమౌషదం
3. మునీశ్వరా అనే పదాన్ని విడదీస్తే ( )
   A) ముని + ఇశ్వరా B) ముని + ఈశ్వరా
   C) మునీ + ఏశ్వరా D) ము + నీశ్వరా
4. కన్నీరు + అవుతుంది దీనిలో పూర్వ పరస్వరాలు వరుసగా ( )
   A) అ + అ B) ఇ + అ C) ఉ + అ D) ఉ + ఉ
5. షష్టి తత్పురుష సమాసానికి ఉదాహరణ ( )
   A) పోరాట ఫలితం B) రెండు కాళ్లు
   C) చదువు పుప్పొడి D) పఠనీయ గ్రంథం
6. హైద్రాబాద్ పట్టణం అనేది ( )
   A) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
   B) సంభావన పూర్వపద కర్మధారయ సమాసం
   C) విశేషణ ఉత్తర పద కర్మధారయ సమాసం
   D) ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసం
7. ధనము లేకుండెదరు మూడు తరములందు అనే వాక్యంలో మూడు తరములు ఏ సమాసం? ( )
   A) ద్వంద్వ సమాసం B) ద్విగు సమాసం
   C) రూపక సమాసం D) బహువ్రీహి సమాసం
8. మతిహీనులు అనే పదానికి సరైన విగ్రహవాక్యం ( )
   A) మతి యొక్క హీనులు B) మతి చేత హీనులు
   C) మతి వల్ల హీనులు D) మతికై హీనులు
9. విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించడాన్ని ఏ అలంకారం అంటారు? ( )
   A) అంత్యానుప్రాస B) స్వభావోక్తి C) ఛేకానుప్రాస D) ఉపమా
10. నానార్థాలను కలిగి ఉండే అలంకారం ( )
    A) శ్లేష B) ఉత్ప్రేక్ష C) లాటానుప్రాస D) రూపకం
11. ఆకాశంలోని నక్షత్రాలు పువ్వుల వలే ఉన్నాయి. దీనిలోని అలంకారం? ( )
    A) ఉపమ B) వృత్యానుప్రాస
    C) అంత్యాను ప్రాస D) ఏదీకాదు

**12.** ఉత్ప్రేక్ష అలంకారానికి ఉదాహరణ ( )

A) తెలంగాణ స్వయం సమృద్ధి గల రాష్ట్రం.

B) ఇంద్రధనస్సు విరగబూసినట్టుగా ఉంది.

C) ఆ పుస్తకం నా పుస్తకంలా ఉంది.

D) కొందరికి రెండు కాళ్లు, మరికొందరికి మూడు కాళ్లు

**13.** మత్తేభంలో వచ్చే గణాలు వరుసగా ( )

A) స, భ, ర, న, మ, య, వ B) న, జ, భ, జ, జ, జ, ర

C) భ, ర, న, భ, భ, ర, వ D) మ, స, జ, స, త, త, గ

**14.** 'పొత్తంబై కడునేర్పుతో హితమును ఉద్బోదించు మిత్రుండు, సం' అనే పద్యపాదం ఏ వృత్తానికి చెందింది? ( )

A) శార్దూలం B) ఉత్పలమాల C) మత్తేభం D) చంపకమాల

**15.** ఆ కంఠంబుగ నిష్ఠ మాధుకర <u>భిక్షాన్నంబు</u> భక్షింపగా (గీత గీసిన పదం ఏ గణం) ( )

A) ర B) భ C) త D) మ

**16.** చంపకమాలలో మొత్తం అక్షరాలు ( )

A) 20 B) 19 C) 21 D) 18

**17.** రాధిక మాట్లాడింది. రాధిక వెళ్లిపోయింది. ఈ వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మారిస్తే ( )

A) రాధిక మాట్లాడింది. వెళ్లిపోయింది. B) రాధిక మాట్లాడి వెళ్లిపోయింది.

C) రాధిక మాట్లాడుతూ వెళ్లిపోయింది. D) రాధిక మాట్లాడింది కానీ వెళ్లిపోయింది.

**18.** బొమ్మ రాముచేత గీయబడింది అనే వాక్యం ( )

A) కర్తరి వాక్యం B) కర్మణి వాక్యం C) ప్రత్యక్ష వాక్యం D) అనుమత్యర్థక వాక్యం

**19.** కిందివాటిలో సంయుక్త వాక్యాన్ని గుర్తించండి. ( )

A) 'నేను రాయగలను' అని హాసిని అన్నది.

B) సుధ పాట పాడుతుంది మరియు నృత్యం చేస్తుంది.

C) సాయి చేత పుస్తకం రాయబడింది.

D) పైవన్నీ

**20.** తామంతా బుద్ధిగా చదువుకుంటామని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులతో అన్నారు. ఇది ఏ వాక్యం? ( )

A) కర్తరి వాక్యం B) ప్రత్యక్ష వాక్యం C) కర్మణి వాక్యం D) పరోక్ష వాక్యం

**PART - B సమాధానాలు**

**1-B; 2-B; 3-B; 4-C; 5-A; 6-B; 7-B; 8-B; 9-B; 10-A; 11-A; 12-B; 13-A; 14-A; 15-C; 16-C; 17-B; 18-B; 19-B; 20-D.**

**రచయిత: జి. అంజాగౌడ్**